క్లుప్తంగా

క్విజ్ పోటీల్లో సత్తా



తెనాలిఅర్బన్: స్టాటిస్టిక్స్ జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో కొత్తపేటలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని సాధించారని కళాశాల అధ్యక్షులు బొల్లిముంత అమరేశ్వరరావు, ప్రిన్సిపల్ చింతల శ్రీనివాసరావు పేర్కొన్నారు. నేషనల్ శాంపిల్ సర్వే వారు సోమవారం గుంటూరులోని జీవీఆర్ అండ్ ఎస్ డిగ్రీ కళాశాలలో క్విజ్ నిర్వహించినట్లు తెలిపారు. మంగళవారం ప్రియదర్శిని కళాశాల ఆవరణలో విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బొల్లిముంత శివరామకృష్ణ, అధ్యాపకులు బోగిరెడ్డి వెంకటసుబ్బారావు, గోపిశెట్టి వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం



తెనాలిటౌన్: బోసురోడ్డులోని సీతారామ మందిరంలో వసంత నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం పురాణ ప్రవచనం అనే అంశంపై బ్రహ్మశ్రీ ములుకుట్ల బ్రహ్మానందశాస్త్రి అనుగ్రహ భాషణం చేశారు. విశ్రాంత డీపీఆర్వో టి.నరసింహారావు, నాగమణి దంపతులు స్వామికి కల్యాణం జరిపించారు. యాజ్ఞికులు భువనగిరి వెంకట సుబ్రమణ్యశాస్త్రి పర్యవేక్షణలో అర్చకులు అగ్నిహోత్రం నరసింహాచార్యులు పూజలు జరిపారు. కల్యాణంలో సందీప్, కామయ్య దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం


తెనాలిటౌన్: గాంధీనగర్‌లోని షిరిడి సాయి వృద్ధాశ్రమంలో వేంకటేశ్వర యోగాసేవా కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధులకు అన్నదానం చేశారు. యోగా సభ్యులు నక్కా శివయ్య, కోటేశ్వరమ్మ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. 35వ వార్డు కౌన్సిలర్ గొడవర్తి సాయి హరేరామ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్వీ యోగా కన్వీనర్ ఎం.రమణయ్య, అనూష, ఆశ్రమ నిర్వాహకులు సత్యనారాయణ, సునీత, పలువురు యోగా సాధకులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో వైద్యశిబిరం



తెనాలిటౌన్: కొలకలూరులో బాపట్ల వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విద్యార్థులు చేపట్టిన ప్రత్యేక శిబిరం మంగళవారం ఆరో రోజుకు చేరింది. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సహకారంతో పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రసన్నకుమారి పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు ఇంటింటికీ వెళ్ళి ప్రజలను వైద్యశిబిరానికి తీసుకువచ్చి పరీక్షలు చేయించారు. తెనాలి హ్యాపీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జానకి వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థినులకు పీహెచ్‌సీ సిబ్బంది హిమోగ్లోబిన్ పరీక్షలను ఉచితంగా చేశారు. స్కూల్ విద్యార్థులకు మల్టీ విటమిన్ టాబ్లెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ ఎం.భానుమతి, ప్రెసిడెంట్ కె.శ్రీమన్నారాయణ, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ దిలీప్, డాక్టర్ సుమంత్, సూపర్‌వైజర్ జి.శ్రీనివాసరావు, ఏఎన్ఎం శిరీష, ఎంఎల్‌హెచ్‌పీలో సుష్మ, టి.లక్ష్మి, హెచ్ఏ శరత్‌బాబు పాల్గొన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రసన్నకుమారి, నాగలక్ష్మి పర్యవేక్షించారు.

ప్రసన్నాంజనేయుడికి వెండి కిరీటం బహూకరణ



ఫిరంగిపురం: 113 తాళ్లూరులోని ప్రసన్నాంజనేయస్వామికి సత్తెనపల్లి మండలం ఫణిదం గ్రామానికి చెందిన ప్రసాద్, ఆదిలక్ష్మి దంపతులు సోమవారం వెండి కిరీటం బహూకరించారు. ఉదయం స్వామివారికి పంచామృతాలతో వేదపండితులు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీసూక్త, పురుషసూక్తాలతో స్వామికి కిరీటాన్ని అలంకరించి నాగవల్లీ దళాలతో అష్టోత్తర, సహస్రనామ పూజలు చేశారు. కార్యక్రమంలో వేదపండితులు ప్రసన్నాచార్యులు, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

• స్వచ్ఛమేవ జయతే



తెనాలి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కోరారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా మంగళవారం స్వయం సహాయక గ్రూపు సభ్యులు, ప్రజాప్రతినిధులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. తడి, పొడి, హానికర వ్యర్థాలను వేర్వేరుగా కార్మికులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, కమిషనర్ ఎం.జశ్వంతరావు, కౌన్సిలర్లు గడవర్తి సాయిహరేరామ్, మల్లిబోయిన సువర్ణ రేఖాదేవి, విజయలక్ష్మి, ఆరోగ్యాధికారి డాక్టర్ కె.నిర్మల, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆకురాతి రామచంద్రరావు, గుమ్మడి ప్రసాద్ పాల్గొన్నారు.

– తెనాలిఅర్బన్

• చిరు ప్రాధాన్యంతో ఆరోగ్యం

ఆహారంలో చిరుధాన్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఆరోగ్య సమస్యలను అరికట్టవచ్చని సర్పంచ్ డి.నాగపుణేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.శకుంతల చెప్పారు. మంగళవారం ఐసీడీఎస్ ఈమని ప్రాజెక్టు ఆధ్వర్యంలో తూములూరు సెక్టారు పరిధిలోని అత్తోట యాదవపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, తల్లులు, విద్యార్థులకు చిరుధాన్యాల ప్రాముఖ్యం గురించి వివరించారు. అనంతరం చిరుధాన్యాలతో తయారు చేసిన వంటల స్టాళ్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీకమల, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

– అత్తోట(కొల్లిపర)



• నిర్విరామ సేవ



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బోసురోడ్డులోని సీతారామ మందిరం ఆవరణలో మంగళవారం 50 మంది మహిళలు నిర్విరామంగా లడ్డూలు తయారు చేశారు. శ్రీరామనవమి రోజున భక్తులకు ఉచిత ప్రసాదంగా అందించేందుకు వీటిని తయారు చేయించినట్లు మందిర నిర్వహణ సేవా సంఘం కార్యదర్శి కల్లూరి సూర్యనారాయణమూర్తి, కోశాధికారి అక్కపెద్ది బాలగోపాల్, సభ్యులు వి.రత్నాకరశాస్త్రి తెలిపారు. శ్రీరామ ఆశీస్సులతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు.

– తెనాలిటౌన్

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కు పంపిణీ



డ్వాక్రా మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలిరూరల్: మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. తెనాలి మండలంలోని పెదరావూరు, సంగంజాగర్లమూడి క్లస్టర్లలోని డ్వాక్రా సంఘాలకు వైఎస్సార్ ఆసరా(డ్వాక్రా రుణ మాఫీ) మూడో విడత పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పెదరావూరులోని కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ తెనాలి మండలంలోని పెదరావూరు, సంగంజాగర్లమూడి క్లస్టర్లలో 6,485 మంది డ్వాక్రా మహిళలు ఉండగా, రూ.5, 38, 55, 931 వైఎస్సార్ ఆసరా ద్వారా అందజేస్తున్నట్టు వివరించారు. గత ప్రభుత్వంలో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రుణమాఫీ హామీని అమలు చేయకుండా చంద్రబాబు మోసం చేశారని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా వైఎస్సార్ ఆసరా పథకానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని, వడ్డీతో కలిపి మొత్తం సుమారు రూ.25 వేల కోట్లు చెల్లించేలా పథకానికి కేటాయింపులు జరిపారని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నాలుగో విడత ఆసరా విడుదలకూ ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కేటాయింపులు ప్రతిపాదించారని వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హామీలన్నింటినీ అమలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటోందని, గత పాలనను, ప్రస్తుత సంక్షేమ పాలనను బేరీజు వేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.102 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి కల్పించామని వెల్లడించారు. సభకు ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ కాకి రమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పిల్లి ఉమాప్రణతి, జగ్గడిగుంటపాలెం సర్పంచ్ కంభం బాలాజీ, తహసీల్దార్ కె.రవిబాబు, ఏపీఎం జయశ్రీ, కుదరవల్లి శంకరరావు, కాకి మనోజ్, బాలరాజు, రావూరి విజయ్, మల్లెపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు పినపాటి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో..

పట్టణంలోని 19, 20, 35, 36 , 37 38 వార్డులకు చెందిన డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని 37వ వార్డులో నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని చెక్కును పంపిణీ చేశారు. ఆరు వార్డులకు చెందిన 1,824 మంది డ్వాక్రా సభ్యులకు రూ.1.45 లక్షల చెక్కు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్, కమిషనర్ ఎం.జస్వంతరావు, కౌన్సిలర్లు గొడవర్తి హరేరామ్, మల్లెబోయిన స్వర్ణరేఖ, వీర్లపాటి విజయలక్ష్మి, వార్డు ఇన్‌చార్జులు కొల్లా గురునాథ్‌గుప్తా, చుండూరు సాయి, గుర్రం హేమలత పాల్గొన్నారు.

ఆలయ సమీపంలో గుంతలు పూడ్చాలి



దేవస్థాన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం సభ్యులు

తెనాలిఅర్బన్: మార్కెట్ సమీపంలోని భక్త ఆంజనేయస్వామి దేవస్థానానికి ఇరువైపులా గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయని తెనాలి పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వారు ఆలయ ప్రాంతాన్ని పరిశీలించారు. నాలుగు లైన్ల రోడ్డు నిర్మించే సమయంలో ఆర్అండ్‌బీ అధికారులు దేవస్థాన గోడకు కలుపుతూ ప్రహరీ నిర్మించాల్సి ఉండగా అలా చేయలేదని చెప్పారు. దీనివలన గుంతలు ఏర్పడాయని పేర్కొన్నారు. వెంటనే గోతులను పూడ్చి ప్రహరీ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు దరిశి శివకోటేశ్వరరావు, సభ్యులు బొమ్మదేవర వెంకటేశ్వరరావు, నారాయణం కమల్‌కుమార్, రావూరి శివశంకరరావు, అబ్దుల్ ఆరిఫ్, అబ్రహం లింకన్, వాకా పేరిరెడ్డి, సిహెచ్.మురళి జగన్‌మోహన్‌రావు, శివరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

కళాకారుడు వెంకటేశ్వరరావుకు సన్మానం



వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న రాఘవేంద్రరావు, నాగేశ్వరరావు తదితరులు

తెనాలిఅర్బన్: నందమూరి తారక రామారావు శత జయంత్యుత్సవాల్లో భాగంగా పెమ్మసాని థియేటర్‌లో మంగళవారం దేవాంతకుడు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. బుధవారం లవకుశ చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం సాంఘిక నాటక కళాకారుడు, రచయిత, దర్శకుడు పసుపులేటి వెంకటేశ్వరరావును సన్మానించారు. కార్యక్రమంలో కన్నెగంటి రాఘవేంద్రరావు, ఉప్పలపాటి నాగేశ్వరరావు, చావా వెంకటేశ్వరరావు, కొడాలి రమేష్, పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, సుంకర హరికృష్ణ, ఎన్టీఆర్ జగన్, ముప్పనేని రాఘవరావు, ముళ్ళపూడి వెంకట్, నల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే చైల్డ్‌లైన్ సేవలపై అవగాహన



మాట్లాడుతున్న ఏఎస్ఐ శివరామకృష్ణయ్య

తెనాలిరూరల్: గుంటూరు రైల్వే చైల్డ్ లైన్, తెనాలి ఆర్పీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో చైల్డ్‌లైన్ సేవలు, స్టోన్ పెల్టింగ్ ఎట్ ట్రెయిన్స్ అన్న అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తెనాలి ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఫతే అలీబేగ్ ఆధ్వర్యంలో స్థానిక మోరిస్‌పేటలోని ఎన్‌సీఆర్ఎన్ఎం హైస్కూలులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు ఆర్పీఎఫ్ ఏఎస్ఐ లక్ష్మి మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మత్తు పదార్థాలు, మద్యపానం, ధూమపానం వల్ల జరిగే నష్టాలను వివరించారు. తెనాలి ఆర్పీఎఫ్ ఏఎస్ఐ శివరామకృష్ణయ్య మాట్లాడుతూ పిల్లలు రైల్వేట్రాక్ దాటే సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చలనంలో ఉన్న రైళ్లపై రాళ్ళు విసరడం వల్ల తలెత్తే అనర్థాల గురించి చెప్పారు. చైల్డ్ లైన్ నోడల్ కో–ఆర్డినేటర్ సుగుణరాణి మాట్లాడుతూ చైల్డ్ లైన్ సేవలు, 1098 టోల్ ఫ్రీ నంబర్ ఆవశ్యకత, ఉపయోగాలను వివరించారు. రైల్వే చైల్డ్ లైన్ గుంటూరు కో–ఆర్డినేటర్ ఎ.కిషోర్ మాట్లాడుతూ పిల్లలు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలు, బాలల హక్కులు, బాలికలపై లైంగిక దాడులు, బాలల అక్రమ రవాణా వంటి అంశాలపై వివరించారు. రైల్వే చైల్డ్ లైన్ కౌన్సిలర్ గ్లోరియా మాట్లాడుతూ పిల్లలు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒత్తిడికి గురికాకుండా ఉండే విధానాల గురించి వివరించారు. పాఠశాల హెచ్ఎం బషీర్‌అహ్మద్, నందన, చెల్సియా, ఆర్పీఎఫ్, చైల్డ్‌లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- 15వ వార్డులో కొనసాగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం



ఎమ్మెల్యే శివకుమార్‌కు హారతి ఇస్తున్న మహిళలు

తెనాలిఅర్బన్: పేద బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 15వ వార్డు డిపో సెంటర్ నుంచి మంగళవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గుంటూరు గోపి సంయుక్త ఆధ్వర్యంలో వార్డు నాయకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. మూడేళ్లలో ప్రతి గడపా పొందిన లబ్ధి గురించి చెప్పారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ బ్రాహ్మణులను అన్ని ప్రభుత్వాలు విస్మరించాయని, తమ ప్రభుత్వం వచ్చిన తరువాత తెనాలి పట్టణంలో సుమారు 800 మంది పేద బ్రాహ్మణులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చామని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమం గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేదన్నారు. 15వ వార్డులో ఇప్పటి వరకు రూ.37.13 కోట్ల మేర సంక్షేమాన్ని అందించినట్లు చెప్పారు. వైఎస్సార్ చేయూత ద్వారా 129 మందికి, వైఎస్సార్ ఆసరా ద్వారా 332 మందికి, సున్నా వడ్డీ ద్వారా 336 మందికి, జగనన్న విద్యాదీవెన ద్వారా 203 మందికి, ఈబీసీ నేస్తం ద్వారా 54 మందికి, అగ్రిగోల్డ్ బాధితులు 58 మందికి, అమ్మఒడి ద్వారా 174 మందికి, రైతు భరోసా ద్వారా 172 మందికి ప్రయోజనం చేకూర్చినట్లు వివరించారు. 411 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. వార్డులో రెండు కొత్త రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరారని, గడప గడపకు మన ప్రభుతం కార్యక్రమం ద్వారా సచివాలయానికి వచ్చే రూ.20 లక్షలతో అన్ని అభివృద్ధి పనులూ చేయనున్నట్టు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు యాతాటి అనిల్, తాడిబోయిన రామయ్య, పేరం సంజీవరెడ్డి, షేక్ దుబాయ్‌బాబు,ఆవుల కోటయ్య, తోట రఘురామ్, గెడ్డేటి ఝాన్సీవాణి, అత్తోట నాగవేణి, 15వ వార్డు నాయకులు మేడిపల్లి ప్రభాకర్, సుంకర కొండలరావు, చెన్ను శ్రీనివాసరావు, సురపుల వెంకట్రావు, సుబ్రమణ్యం మాష్టారు, మామిడిబత్తుల సుబ్రమణ్యం, హరిదాసు గౌరిశంకర్, పీకా నాగరాజు, శివరామకృష్ణ, కౌజర్ జాహా, ములుకుట్ల రఘునాథ్, లక్ష్మణ్ శాస్త్రి, రామకృష్ణ, శ్రీనివాస్, నారాయణ, శేషగిరి పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

తెనాలిటౌన్: మాతృశ్రీ జిల్లెళ్లమూడి అమ్మ శత జయంత్యుత్సవం సందర్భంగా బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం స్వరాజ్ టాకీస్ సెంటర్‌లో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అన్నాబత్తుని శివకుమార్, భీమరాజు భాగ్యలక్ష్మి ప్రారంభించారు. బ్రాహ్మణ పరిషత్ ప్రధాన కార్యదర్శి పి.పురుషోత్తమ శర్మ మాట్లాడుతూ మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల ద్వారా ఎంతో మందికి విద్యాదానం చేసిన మహోన్నతమూర్తి జిల్లెళ్లమూడి అమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో తాడేపల్లి లోక్‌నాథ్‌శర్మ, పరాశరం వెంకట రామ్‌గోపాల్, వి.ఉమామహేశ్వరావు, టి.దత్తు, వి.మాధవ, సిహెచ్.శ్రీనివాస్, సిహెచ్.గోపాలకృష్ణ, శ్యామ్ సుందర్ శర్మ, ఆదిశేషగిరిరావు, వెంకటేశ్వర్లు, రామకృష్ణ శర్మ, ఆనంద్ శర్మ, శ్రీనివాస్, తెలుగుపండితులు శారద వరప్రసాద్, వి.హనుమంతరావు పాల్గొన్నారు.

హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో..

తెనాలిటౌన్: కఠెవరం గ్రామ సమీపంలో కాల్వ కట్టపై నివసిస్తున్న హోప్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు పాముల రూజ్‌వెల్ట్ ఆధ్వర్యంలో మంగళవారం 200 మంది పేదలకు పేదలకు అన్నదానం చేశారు. రూజ్‌వెల్ట్ మాట్లాడుతూ దివంగత పాముల ఐజయ్య చేసిన పరిచర్యను గుర్తు చేసుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అచ్చిరెడ్డి, సునీల్, లూతమ, స్వర్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్‌ఫాంపై గుర్తుతెలియని వృద్ధుడి మృతి



గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం

తెనాలిరూరల్: తెనాలి రైల్వే స్టేషన్ ప్లాట్‌పాంపై గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని జీఆర్పీ పోలీసులు మంగళవారం గుర్తించారు. మృతుడి వయసు సుమారు 70 ఏళ్లు ఉంటుంది. తెల్ల పంచ లేత నీలం రంగు నిండు చేతుల చొక్కా ధరించి ఉన్నాడు. మృతదేహం వద్ద ఎటువంటి ఆధారమూ/టికెట్ లేదు. మృదేహాన్ని తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిరుధాన్యాలపై అవగాహన ర్యాలీ



కఠెవరంలో నిర్వహించిన ర్యాలీ

తెనాలిటౌన్: చిరు ధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జెడ్పీటీసీ సభ్యురాలు పిల్లి ఉమాప్రణతి సూచించారు. రూరల్ మండలం కఠెవరం గ్రామంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జెడ్పీటీసీ పిల్లి ఉమాప్రణతి, సీడీపీఓ డి.గీతాంజలి, సర్పంచ్ బండికళ్ళ ప్రసాద్, ఉప సర్పంచ్ మంచాల సురేష్, సూపర్‌వైజర్ హిమబిందు పాల్గొన్నారు. చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల బీపీ, షుగర్ రాకుండా నివారించవచ్చని సీడీపీవో తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన వైఎస్సార్ కిట్‌లను గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేశారు. తల్లులు, పిల్లలు చిరుధాన్యాలను రోజువారీ ఆహారంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎల్‌పీహెచ్ ప్రియాంక, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

రైతులందరినీ భాగస్వాములను చేయాలి



సర్వేయర్, వీఆర్‌వోలతో మాట్లాడుతున్న తహసీల్దార్

తెనాలిరూరల్: భూముల రీ సర్వే, ఫీల్డ్ వెరిఫికేషన్ చేయనున్న నేపథ్యంలో రైతులందరినీ, ప్రజలను భాగస్వాములను చేయాలని తహసీల్దార్ కె.రవిబాబు సిబ్బందికి సూచించారు. మల్లెపాడు, సంగంజాగర్లమూడి, నందివెలుగు గ్రామాల భూముల రీ సర్వే ఓఆర్ఐ మ్యాపులు వచ్చిన నేపథ్యంలో ఆయా గ్రామాల్లో రీ సర్వే బుధవారం నుంచి ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్, వీఆర్వోలు, గ్రామ సచివాలయ సిబ్బందితో తహసీల్దార్ మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. శతాబ్దం క్రితం బ్రిటిష్ హయాంలో సర్వే జరిగిందని, ప్రస్తుతం రీ సర్వే వల్ల భూ వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. గ్రామాల్లో డ్రోన్ సర్వే ఇప్పటికే పూర్తయిందని, గ్రామ సభల అనంతరం సర్వే ప్రారంభించనున్నట్టు చెప్పారు. ఏళ్ల తరబడి కలెక్టర్, సబ్ కలెక్టర్, తహీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పరిష్కారం కాని వివాదాలు సర్వేతో సమసిపోతాయని, ప్రజలకు దీని గురించి అవగాహన కల్పించాలని సూచించారు.

ఆటో ఢీకొని వృద్ధురాలి మృతి

తెనాలిరూరల్: ఆటో ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన తెనాలిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు పట్టణ సుల్తానాబాద్‌కు చెందిన సొనాలీభాయి(80) మంగళవారం సాయంత్రం నడుచుకుంటూ వెళుతుండగా మార్కెట్ యార్డు ఎదుట వెనుక నుంచి వచ్చిన ఆటో ఢీకొట్టింది. ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. త్రీ టౌన్ పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు లారీలు సీజ్

తెనాలి రూరల్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. నియోజకవర్గంలోని కొల్లిపరలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో తెనాలి ఇన్‌స్పెక్టర్ ఏపీ. చలం, సిబ్బంది మంగళవారం గుర్తించారు. వాహనాల యజమానులపై కేసులు నమోదు చేసి కొల్లిపర పోలీసులకు అప్పగించారు.

కేఎల్‌యూలో అంతర్జాతీయ సదస్సు

తాడేపల్లిరూరల్: వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో కమ్యూనిక్ అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఐఐడీ ఆర్కిటెక్ట్ కార్తీక్, విజయవాడ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి ఆర్కిటెక్ట్ ప్రియా జాన్సన్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్ట్ కార్తీక్ మాట్లాడుతూ కమ్యూనిక్ అనేది యువ ఆర్కిటెక్ట్‌లకు తెలియజేయడం ప్రథమ ఉద్దేశంగా ఈ సదస్సును నిర్వహించడం ఆనందదాయకమని చెప్పారు. కార్యక్రమంలో డెప్యూటీ సేట్ ఆర్కిటెక్ నవీన్ కాంతి, ఆర్కిటెక్ సలీం అన్వర్ ఖురేషి, నవీన్ కణితి, డెప్యూటీ విభాగ అధిపతి ఆర్కిటెక్ట్ కిరణ్‌కుమార్, కేఎల్‌యూ ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

తాడేపల్లిరూరల్: ఉండవల్లి సెంటర్ నాలుగు రోడ్ల కూడలిలో మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త శింగంశెట్టి వెంకటేశ్వరరావు మజ్జిగ పంపిణీ చేశారు.

ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్ట్



మంగళ గిరి: పెదవడ్లపూడిలోని హిందూ శ్మశాన వాటికలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఈబీ సీఐ మారయ్యబాబు మంగళవారం తెలిపారు. వారి వద్ద నుంచి ఒకటిన్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పెదవడ్లపూడి శ్మశానవాటికలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి పెదవడ్లపూడి, భగత్‌సింగ్‌నగర్, బాప్టిస్ట్‌పేటకు చెందిన దిలీప్, వెంకట నాగార్జున, బి.రవిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఎస్ఈబీ ఎస్ఐ మల్లికార్జున్, సిబ్బంది పద్మజ, శ్రీనివాసరావు, హనుమంతు, రజని పాల్గొన్నారు.